18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 28 డిసెంబర్ 2024 పేజీలు : 10

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు వెలకట్టలేనివి

## మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలియజేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) : మాజీ దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశం చేసిన సేవలు వెలకట్టలేని వని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలిపి విచారం వ్యక్తం చేశారు. మన దేశం ఇతర దేశాలకు పోటీపడే విధంగా ఆర్థిక సంస్కరణలు రూపొందించి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధానిగా ఆయన పోషించిన పాత్ర తెలంగాణ ప్రజలు మర్చిపోరని గుర్తు చేశారు. ఆయన మృతి దేశానికి తీరని లోటని, ఆయన రాజకీయ జీవితం , ప్రధాని గా ఆయన పనితీరు నేటితరం నాయకులకు ఆదర్శనీయమని అన్నారు.

# ఇటుక బట్టీల్లోనే బందీ అయిన బాల్యం

- యధేచ్ఛగా కలప రవాణా - పట్టించుకోని అటవీ శాఖ అధికారులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): బడికెళ్లాల్సిన బాలల జీవితం ఇటుక బట్టీల్లోనే బందీ అవుతున్న బాల్యం,పెన్ను,పుస్తకం పట్టుకుని చదువుకోవల్సిన ఆ చిన్నారులు మట్టి కలుపుతూ ఇటుకలు తయారు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వాలు మరోవైపున మన ఊరు మన బడి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా బాలలు బాల కార్మికులుగానే మిగిలిపోతున్నారు. చౌడాపూర్ మండల పరిధిలోని కిష్టంపల్లి తండాలో ఓ ఇటుకల బట్టి తయారీలో బాల కార్మికులు పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బాల కార్మిక చట్టాలు పకడ్బందీగా ఉన్నా వాటిని అమలు చేసేందుకు ముందుకు వచ్చే వారు లేకపోవడంతో బట్టీల యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా చిన్నారులతో పనులు చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బట్టీల్లో పని చేసే కార్మికుల కుటుంబాల పిల్లలకు విద్యనందించేందుకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యాబోధన చేయాలన్న నిబంధనలు ఉన్న వారికి విద్యనందించేందుకు బట్టీల నిర్వాహకులుకు తెలిసిన వారిచే పనులు చేయించుకుంటూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. వేకువ జామున 5 గంటల నుండి రాత్రి వరకు వాళ్లతో పనులు చేయిస్తూ బాలల హక్కులను కాలరాస్తున్నారని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. మిగతా 3లో

# అక్రమార్జన కోసమేనా డిప్యూటేషన్

## వీడని రెవెన్యూ అధికారి హర్షద్ అహ్మద్

- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ - డిప్యూటేషన్ రద్దు చేసిన మేడ్చల్‌ను వీడని రెవెన్యూ అధికారి హర్షద్ అహ్మద్ - జిల్లా కలెక్టర్‌కు లెటర్ రాసిన తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్






మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) :మేడ్చల్ పురపాలక సంఘంలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారి హర్షద్ అహ్మద్ డిప్యూటేషన్ రద్దు చేస్తూ నవంబర్ నెల 5వ తేదీన ప్రొసీడింగ్ నెంబర్ ACLB/ULB/192/2024 మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు గత నెలలో ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ గత కొంతకాలంగా ప్రజా పాలన సర్వేల పేరుతో విధులు నిర్వహించి ఆ సర్వేల అనంతరం వెళ్ళిపోతారని తెలిసింది. మిగతా 3లో

# మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప మానవతా వాదిని కోల్పోయింది


- మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతితో దేశం ఒక గొప్ప మానవ తావాదిని, గొప్ప ఆర్థిక వేత్తను కోల్పో యిందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రధానిగా, ఆర్థికశాఖ మంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవ లు చిరస్మర ణీ యమని గోలి కొని యాడారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిపట్ల శుక్రవారం గోలి శ్రీనివాస్ రెడ్డి సంతాపం తెలిపి విచారం వ్యక్తం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో విభిన్న సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మేధావి మన్మోహన్‌సింగ్ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో యూపిఏ ప్రభుత్వ హాయంలో ప్రధానిగా ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేదని, మన్మోహన్‌సింగ్‌ను తెలంగాణ సమాజం ఎన్నటికి మర్చిపోరని గోలి గుర్తు చేశారు. మచ్చలేని రాజనీతిజ్ఞుడిగా గుర్తింపు పొందిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జీవితం నేటితరానికి ఆదర్శనీయమని గోలి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

# దాతల సహకారం ఎంతో గొప్పది

- కళాశాల భవన నిర్మాణానికి రూ.11లక్షలు విరాళం
- వ్యాపార వేత్త శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే





షాద్‌నగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 27) : దాతల సహకారం ఎంతో గొప్పదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ టౌన్‌షిప్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి రూ. 11 లక్షల చెక్కును ఎమ్మెల్యేకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... విద్యార్థుల నాణ్యమైన చదువు కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళశాల భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ కళశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం సహాయాన్ని అందిండంలో ప్రతి ఒక్కరు బాగాస్వాములు కావాలని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థుల కష్టాలు తెలుసుకున్న ఎమ్మెల్యే నూతన భవన నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తులో ఆదునిక విద్య అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డి, విశ్వం, శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ ఇబ్రహిం,దంగు శ్రీను,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు...

### మాజీ ప్రధానికి ఘన నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు...





మొయినాబాద్ మేజర్ న్యూస్ :భారత మాజీ ప్రధాని,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారతదేశ ఆర్థిక చరిత్రను కీలక మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ శ్రీ మన్మోహన్ సింగ్ మృతి చాలా బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందిన సంఘటన తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మొయినాబాద్ చౌరస్తాలో ఆయన చిత్రపత్రానికి పూలమాలలు వేసిన నివాళులర్పించడం జరిగింది.

సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఆర్థిక వ్యవస్థను చరిత్ర మలుపు తిప్పిన మహా జ్ఞాని దేశంలో ఎన్నో సంస్కరణలను చేపట్టి దేశ చరిత్రనే గాడిల పెట్టిన మహనీయుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని వారు అన్నారు ముఖ్యంగా ఆయన ప్రధానిగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ చరిత్రలో ఆయన పేరు నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్,టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్,టిపిసిసి నాయకులు వసంతం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిలి మనెయ్య,మండల నాయకులు మహేందర్ రెడ్డి,గౌరీ సతీష్ షాబాద్ దర్శన్ డి మహేందర్ రెడ్డి ఎస్ వసంతం ఎం రవీందర్ రెడ్డి కే సంజీవరెడ్డి సర్దార్నగర్ విచ్ చైర్మన్ జంగయ్య,డి కృష్ణారెడ్డి,ఎం వెంకటరెడ్డి మాజీ సర్పంచ్,రాజు కేబుల్,హనుమంతు యాదవ్,కే గణేష్, కే యాదయ్య,మాజీ ఎంపీటీసీలు ఆంజనేయులు గౌడ్,ఆర్ మల్లేష్ గౌడ్,మహేందర్ రెడ్డి,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలకృష్ణారెడ్డి,పి శ్రీనివాసరెడ్డి బాబన్న సత్యనారాయణ కే రమేష్,కాంగ్రెస్ నాయకులు షాపూర్ ఆర్ రాజు గౌడ్,బి చంద్ర రెడ్డి,బి వెంకటరెడ్డి,ఎం కృష్ణారెడ్డి,సుధాకర్ గౌడ్ కృష్ణ,అప్పోజిగూడ నరసింహ, తోల్కట్ట ప్రభాకర్ రెడ్డి,జి నర్సింగరావు,రాములు,చిన్న మంగళారం శ్రీకాంత్ రెడ్డి,బిక్షపతి తలారి మత్స్యకారుల ప్రెసిడెంట్,బాలరాజు వెంకటాపూర్,విట్టల్ వీరన్నపేట్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గుర్రంపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

### - అమ్మవారికి భారీగా మొక్కులు చెల్లించిన గ్రామ ప్రజలు - ఎడ్లబండ్లు, బోనాలతో భారీగా ఊరేగింపు





జిల్లెడ్ చౌదరిగూడెం, డిసెంబర్ 27, (మేజర్ న్యూస్):మండల పరిధిలో ని గుర్రంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు పోచమ్మ బోనాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ చివరి వారంలో ఆనవాయితీగా ఈ భోనాలను గ్రామ ప్రజలు సంప్రదాయం గా పద్ధతిలో జరుపుకుంటారు. బోనాల సందర్భంగా అమ్మ వారి దేవాలయం కు రంగులు వేసి విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా అలంకరించారు. ఉదయం నుండి గ్రామప్రజలు అమ్మవారి ఆలయానికి వెళ్లి పట్టు చీరలు సమర్పించి, నైవేద్యం తో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు ఎడ్ల బండ్లు, బోనాలతో భారీగా బయలుదేరి పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా బోనాలతో వెళ్లి అమ్మ వారికి గ్రామ ప్రజలు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. బోనాల పండుగా సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంట్లో బంధువుల తో సందడిగా మారింది.

## లోక సమస్త హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శిగా కావలి నారాయణ



మొయినాబాద్ మేజర్ న్యూస్ :మానవ హక్కులకు భంగం కలిగితే వెంటనే సంస్థ ద్వారా స్పందించి తగిన న్యాయం చేయడమే కాకుండా హక్కులపై ప్రజల్లో అవగహన కల్పించడమే తమ లక్ష్యమని లోకసమస్త హ్యూమన్ రైట్స్ రం గారెడ్డి జిల్లా కార్యదర్శి కావలి నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు. మండలంలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కావలి నారాయణ లోకసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ నర్సింహ్మలు ఆయనకు నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సం దర్భంగా కావలి నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతపెద్ద భాధ్యత అప్పగించినందుకు సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ నర్సింహ్మలు, మరియు సంస్థ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముమ్ముందు సంస్థ అధ్వర్యం లో మానవహక్కుల గురించి మరిన్ని అవగహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నా వంతు కృ షి చేస్తానని నారాయణ పేర్కొన్నారు. మానవ హక్కులకు భంగం కలిగితే వెంటనే సంస్థ ద్వారా స్పందించి తగిన న్యాయం చేయడమే కాకుండా హక్కులపై ప్రజల్లో అవగహన కల్పించడమే తమ లక్ష్యమన్నారు.

### వికలాంగులకు బస్ పాసులు అందించిన మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్




యాచారం, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 27): మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్ ఆ గ్రామ వికలాంగులకు శుక్రవారం ఉచిత బస్ పాసులు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని, పేదలు, బడుగు బలహీనులు స్వేచ్ఛగా జీవనం సాగించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అభివర్ణించారు. వికలాంగులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం కృషి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని, పింఛన్ల విషయంలో త్వరలోనే వారికి తీపి కబురు చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కానమోని జంగయ్య, ఉపాధ్యక్షుడు కాసాని వెంకటయ్య, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంబాలపల్లి రమేష్, ఉపాధ్యక్షులు గుండ మల్ల వంశీ, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాసాని శ్రావణ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జోగు జంగయ్య, మాజీ వార్డు సభ్యులు రత్నాల జంగయ్య, జిల్లా రమేష్, కిషన్ నాయక్, రాజు నాయక్, వెంకటేష్, వెంకటయ్య, శ్రీశైలం, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత మన్మోహన్‌సింగ్

### ఆయన సేవలు మరువలేనివి కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) : భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని అన్నారు శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని కౌన్సిలర్ వెంకటేష్ తెలిపారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో ఒకరు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందని తెలిపారు. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని కౌన్సిలర్ వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు.

## 15 లక్షలు రూపాయల మద్యం పట్టివేత

### -డ్యూటీ ఫ్రీ మద్యం ముసుగులో లిక్కర్ వ్యాపారం -పట్టుబడ్డ ఆర్.జి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్, హెూంగార్డ్ -మూడు మద్యం కార్ల స్వాధీనం.. -అయిదుగురు నిందితులపై కేసు నమోదు

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) : ఎక్సైజ్ డిటిఎఫ్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి.. శంషాబాద్ ఎయిర్పోర్టులో పనిచేస్తున్న కానిస్టేబుల్ హెూంగార్డులు కలిసి డ్యూటీ ఫ్రీ లిక్కర్ ను నూతన సంవత్సరం వేడుకల కోసం భారీగా కొనుగోలు చేసిన రూ. 15 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్ లో భాగంగా విధులు నిర్వహించే కానిస్టేబుల్, హెూంగార్డు మరి కొంతమంది కలిసి ఎయిర్పోర్టులో ఉండే డ్యూటీ ఫ్రీ లిక్కర్ దుకాణాల నుంచి మద్యాన్ని పలువురు ప్యాసింజర్ల పేరుతో కొనుగోలు చేసి బ్లాక్ లో అమ్ముతూ లాభాలను ఆర్జిస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టినటువంటి ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులు డ్యూటీ ఫ్రీ మద్యం అమ్మకాలు జరుపుతుండగా మూడు కార్లను, వాటిలో లభించిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 15 లక్షలు ఉంటుందని శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు. ఇలా చేయడం వల్ల ఎక్సైజ్ ఆదాయానికి చాలా గండి పడుతుందని సమాచారం మేరకు ఈ మద్యం బాటీలను పట్టుకున్నట్లు తెలిపారు.

## భారతదేశ గొప్ప ఆర్థిక సంస్కర్త డాక్టర్ మన్మోహన్ సింగ్

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) : భారతదేశ అభివృద్ధి కోసం గొప్ప ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధానమంత్రి దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సురేష్ అన్నారు. మన్మోహన్ సింగ్ సేవలు భారత దేశ ప్రజలు మరువలేని అని ఆయన కొనియాడారు. ఆయన పాలనలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల వల్ల నేడు దేశం యొక్క ఆర్థిక స్థితి ఎంత ఉన్నత స్థాయికి చేరుకుందని ఈ సందర్భంగా కొనియాడారు. మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాల పరిపాలనలో రైతులు పారిశ్రామికంగా దేశాన్ని ఎంత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని రాచమల్ల సురేష్ అన్నారు. నేడు ఆయన మన మధ్యలో లేకపోవడం భారతజాతికి ఎంతో లోటని అన్నారు. ఆయన ఆదర్శాలను కొనసాగిస్తూ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ రాబోవు కాలంలో అధికారంలోకి వస్తుందని రాచమల్ల సురేష్ ఈ సందర్భంగా అన్నారు.

### మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి : కాంగ్రెస్ నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 27): భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ బీం రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ప్రపంచంలోనే అత్యధిక ధనిక దేశాలతో పోటీగా భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడపారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాస్, బిఎస్పి మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం రమేష్, నాయకులు గోదాస్ భద్రయ్య, సామల రవీందర్ రెడ్డి, ఉదయ్ కుమార్, నరసింహ, కేశమోని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల్లోనే బందీ అయిన బాల్యం


బట్టీ వద్ద అక్రమ కలప

*మొదటిపేజీ తరువాయి...*

చిన్నారులతో అయితే తక్కువ జీతంతో పని ఎక్కువ చేయించుకోవచ్చన్న స్వార్థం వల్లే ఇక్కడ బట్టిలో ఈ పరిస్థితి తయారైందన్న వాదనలు వినిపిస్తున్నారు. బాల కార్మిక చట్టాలు అమలవుతున్న తీరుపై తరచూ తనిఖీలు చేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం విస్మయానికి గురి చేస్తుంది. కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాల్సిన యంత్రాంగం బట్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని, కనీసం ఇక్కడ పనిచేస్తున్న బాల కార్మికులకు విముక్తి కలిగించయినా వారికి విద్యాభ్యాసం అందించే విధంగా చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నరు.

**యాదేచ్ఛగా అక్రమ కలప రవాణా**

కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగటమే కాకుండా టన్నుల కొద్దీ కలప ఇటుక బట్టీలకు తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు, లారీల్లో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ప్రతిరోజూ రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది. అధికారుల చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేని పక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని అంటున్నారు. విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతు ంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమం గా రవాణా చేస్తున్నారు. ఇప్పటికైనాపై అధికారులు కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాలని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) :
భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు మేడ్చల్ పురపాల సంఘం పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళు లు అర్పించారు. మేడ్చల్ పురపాలక, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మల్కాజ్ గిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు, మేడ్చల్ పురపాలక, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మేడ్చల్ పురపాలక సంఘం కౌన్సిలర్ కౌడె మహేష్, మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్

### కీసర మండల కాంగ్రెస్ శ్రేణులు

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):నూతన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని పలువురు కీసర మండల కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రముఖులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నూతన ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ మార్కెట్లను బలోపేతం చేసిన గొప్ప రాజకీయవేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. విద్యా రంగంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని, పాలనలో పారదర్శకతను పెంచేందుకు సమాచార హక్కు చట్టాన్ని అమలు చేసిన మహనీయుడని ప్రశంసించారు. దేశానికి, కాంగ్రెస్ పార్టీకి ఆయన లేని లోటు పూరించలేనిదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, పిఏసీఎస్ వైస్ చైర్మన్



పన్నాల బుచ్చి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందాడి సత్తి రెడ్డి, వివిధ పదవులలో ఉన్న పార్టీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు ఎన్కతల శనేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

### ★ ఆలయ కమిటీ ఈవో నరేందర్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27)ః వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎంకతల శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో ఉన్న శ్రీ శనీశ్వర స్వామికి మార్గశిర కృష్ణ త్రయోదశి అనురాద నక్షత్రంలో కూడి వస్తుందని జాతకరీత్యా శని దశ అంతర్దశలు అర్థాష్టమ అష్టమఏలినాటి శని నడుస్తున్నందున వారు తమ దోష నివారణ పూజలు ఎంచుకోవడానికి చాలా అనువైన రోజు కనుక శ్రీ స్వామివారికి తైలాభిషేకాలు అర్చనాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఈవో నరేందర్ తెలిపారు. ఇంత పవిత్రమైన శని త్రయోదశి రోజు చాలా సంవత్సరాల తర్వాత వచ్చిన శ్రీ శనీశ్వర స్వామికి ఇష్టమైన నల్ల నువ్వుల నూనె నల్లని గుడ్డతో తైలాభిషేకం చేయిస్తే మనిషికి పట్టిన శని పోతుందని పురోహితులు తెలుపుతున్నారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన భక్తులకు తెలిపారు.



# అక్రమార్జన కోసమేనా డిప్యూటేషన్

## వీడని రెవెన్యూ అధికారి హర్షద్ అహ్మద్

*మొదటిపేజీ తరువాయి...*

మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో డిప్యుటేషన్ పై బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నేటి వరకు రెవెన్యూ అధికారి హర్షద్ అహ్మద్ విధుల నుంచి రిలీవ్ కాకపోవడంతో మేడ్చల్ పురపాలక సంఘం ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో రెవెన్యూ పూర్తిస్థాయి అధికారిగా విజయలక్ష్మి విధులు నిర్వహిస్తున్నప్పటికీ డిప్యూటేషన్ పై ఉన్న హర్షద్ అహ్మద్ విధులు నిర్వహిస్తూ విచిత్రం ఏమిటంటే రెవెన్యూ అధికారి విజయలక్ష్మి చేయాల్సిన విధులన్నీ హర్షద్ అహ్మద్, పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి కలిసి వ్యవహారాలు నిర్వహిస్తున్నట్టు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారి హర్షద్ అహ్మద్ ను వెంటనే మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయం నుంచి రిలీవ్ చేయాలని పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేకాతర్ :**

రెవెన్యూ అధికారి హర్షద్ అహ్మద్ సాధారణ బదిలీలలో భాగంగా తూముకుంట పురపాల సంఘం కార్యాలయంలో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ రిలీవ్ కాకుండా నేటికీ విధులు నిర్వహిస్తుండడం విడ్డూరం. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని మేడ్చల్ పురపాలక సంఘం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమార్జన కోసమేనా డిప్యూటేషన్ వీడని రెవెన్యూ అధికారి హర్షద్ అహ్మద్ :**

మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో పూర్తిస్థాయి రెవెన్యూ అధికారిగా విజయలక్ష్మి విధులు నిర్వహిస్తున్నప్పటికీ డిప్యూటేషన్ పై వచ్చిన హర్షద్ అహ్మద్ పూర్తిస్థాయి రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తూ మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఇటీవల ఇంటి నెంబర్ కేటాయింపులలో, టాక్స్ వసూళ్లలో మున్సిపల్ చట్టాలను, లోపాలను అడ్డుగా పెట్టుకుని వ్యవహారాలు సాగిస్తున్నట్లు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కల్పించుకుని తగు చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.

**జిల్లా కలెక్టర్‌కు లెటర్ రాసిన తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ :**

డిప్యూటేషన్ పై మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న హర్షద్ అహ్మద్ ను గత నెల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు డిప్యూటేషన్ రద్దు చేశారు. హర్షద్ అహ్మద్ తూంకుంట పురపాలక సంఘం కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా బాధ్యతలు నిర్వహించాల్సిన హర్షద్ అహ్మద్ బాధ్యతలు తీసుకోకపోవడంతో ఈ నెల 20వ తేదీన తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్ గోపాల్ లెటర్ నెంబర్ C1/TMC/2132/2024తో తూంకుంట పురపాలక సంఘం కార్యాలయంలో విధులలో చేరడానికి రిపోర్ట్ చేయలేదని లేఖ రాశారు.

# రాంపల్లి-ఘట్కేసర్ రహదారి పనులను పరిశీలించి సూచనలు జారీ చేసిన... చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 27):
రాంపల్లి నుంచి ఘట్కేసర్ వెళ్లే రహదారి పై గుంతల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాగారం మున్సిపా లిటీ చైర్మన్ చంద్రా రెడ్డి తక్షణమే స్పందించారు. ప్రజల ప్రయాణానికి ఇబ్బందు లు లేకుండా తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి స్వయంగా చేరుకుని రహదారి పరిస్థితిని పరిశీలించి, మరమత్తు పనులను వెంటనే ప్రారంభించేలా అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టాం. త్వరలోనే ఈ రహదారి పూర్తిస్థాయి మరమత్తులతో పటిష్ఠంగా మారుతుంది,” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రావు, రామ్ రెడ్డి, ప్రశాంత్, రవీందర్ రెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొని మరమత్తు పనులను పరిశీలించారు.





## అందుగుల వాగుపై వంతెన నిర్మాణానికి
# మోక్షం లభించేనా?

- వాగుపై వంతెన లేక వరదనీటితో స్థంభిస్తున్న మూడు జిల్లాల సరిహద్దు గ్రామాలకు రాకపోకలు
- దశాబ్దాల కాలంగా ఎన్నికలకు ముందు వివిధ రాజకీయ పార్టీల నేతల హామీలు నేటికి ఆచరణకు నోచుకోని వైనం
- కాంగ్రెస్ ప్రజాపాలనలో అందుగుల వాగుపై వంతెన నిర్మించి ఇబ్బందులు తీర్చాలంటున్న స్థానికులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27):మాడ్గుల మండలం అందుగుల వాగుపై వంతెన నిర్మాణం దశాబ్ధాల కాలంగా మూడు జిల్లాల సరిహద్దు గ్రామాల వాహనదారులు, రైతులు, ప్రజలకు అందని ద్రాక్షగానే మారుతున్నది. ఎన్నికల సమయంలో వాగుపై వంతెన నిర్మాణానికి కృషిచేస్తామన్న వివిధ రాజకీయపార్టీల నేతల హామిలు నేటికి ఆచరణకు నోచుకోకపోవడంతో వర్షాకాలంలో ఎగువనుండి పారే భారీ వరదనీటి మూలంగా అందుగుల నుండి దక్షిణ భాగంలో ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇదంపల్లి మొదలు పడమరన ఉన్న మాడ్గుల మండలం గిరికొత్తపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ, సిరుసనగండ్ల మీదుగా ఆయా జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనదారులు, సమీప పొలాల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ గ్రామం నుండి నాగర్‌కర్నూల్ జిల్లా, నల్లగొండ జిల్లాతో పాటు రంగారెడ్డి జిల్లాలోని వివిధ గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా ప్రభుత్వం వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ అందుగుల గ్రామస్థులు, స్థానిక యువజన సంఘాల నాయకులు నివధిక దీక్షలు చేపట్టి జిల్లా ఉన్నతాధికారులు, అప్పటి ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్య తీవ్రతను చాటారు. అదేవిధంగా గతంలో ఈ వాగును అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావుతో పాటు అధనపు కలెక్టర్‌గా వున్న ప్రతీక్‌జైన్ తదితర ఉన్నతాధికారులు సైతం సందర్శించి వంతెన నిర్మాణ ఆవశ్యకతను ప్రభుత్వానికి నివేదిస్తామని స్థానికులకు భరోసానిచ్చి వెళ్ళడంతో వంతెన నిర్మాణంపై ఆయా జిల్లాల సరిహద్దు గ్రామాల వాహనదారులు, రైతులు, ప్రజలు పెట్టుకున్న ఆశలన్ని అడియాశలుగానే మిగిలిపోయాయి. ఈ నేపధ్యంలో గ్రామీణ ప్రాంతాల రహదారులు, వంతెనల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలోనైనా తమ ఇబ్బందులు తీరితే బాగుండని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కాగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అందుగుల గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో స్థానికులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి, ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను నిస్పక్షపాతంగా అర్హులందరికి అందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి కృషిచేస్తున్న ప్రస్తుత తరుణంలో అందుగుల వాగుపై వంతెన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

**గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డికి నివేదించాం**



అందుగుల వాగుపై వంతెన లేకపోవడంతో మూడు జిల్లాల సరిహద్దు గ్రామాల వాహనదారులు, స్థానిక రైతులు వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను తమ గ్రామమస్థులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే వాగుపై వంతెన నిర్మాణానికి శాయశక్తులా కృషిచేస్తానని, సుద్ధపల్లి వాగుపై వంతెన నిర్మాణ అనంతరం రెండో విడతలో అందుగుల వాగుపై వంతెన నిర్మాణానికి చర్యలు చేపడ్తామని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపుతున్నారు. తమ గ్రామవాగుపై వంతెన నిర్మాణానికి ఆయన ఇచ్చిన హామిపట్ల అందుగుల గ్రామస్థులు ఎనలేని నమ్మకంతో ఉన్నారు.

## కార్మికులందరి మజ్దూర్‌యూనియన్
# అండగా వుంటాం

- నాట్కో మజ్దూర్ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరణలో ఎంపి రఘునందన్‌రావు, బిజెపి నేత నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి




నందిగామ, మేజర్‌న్యూస్(డిసెంబర్ 27): నాట్కో కార్మికులకు అండగా వుంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవచూపుతామని మెదక్ పార్లమెంట్ సభ్యులు, మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు రఘునందన్‌రావు, బిజెపి నేత నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డిలు అన్నారు. కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా మజ్దూర్ యూనియన్ అవిశ్రాంతంగా కృషిసల్పుతున్నట్లు వారు పేర్కొన్నారు. నందిగామ మండల పరిధిలోని నాట్కో కంపెనీ మజ్దూర్ యూనియన్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపి రఘునందన్‌రావు, బిజెపి నేత శ్రీవర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. మజ్దూర్ సంఘ నాయకులు వారిని పూలమాలలు, శాలువాలతో సత్కరించిన అనంతరం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్‌సంఘ్ వర్కింగ్‌ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు టి. శ్రీనివాస్, సిహెచ్. శ్రీను, జి. నర్సింహ్మ, జాయింట్ సెక్రెటరిలు పాండు, విష్ణు, యాదిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులురాంసింగ్, బాబు, రాందాస్, కోశాధికారి శేఖర్, సభ్యులు శివన్నారాయణ, కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, సత్తయ్య, యాదయ్య,నరేష్, అంజనేయులు, పాండు, మల్లేష్, రాములు, రాజు, రాందాస్, పర్శరాంరెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్‌సింగ్ మృతితో దేశం గొప్ప నేతను కోల్పోయింది

- కొత్తూరులో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు
- మాజీ ప్రధాని సేవలను కొనియాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప నేతను కోల్పోయిందని కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి అన్నారు. ఆర్థికశాఖమంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. కొత్తూరు మున్సిపాలిటి ప్రధాన కూడలిలో శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరమైన మూలాల నుంచి ఎదిగి ఆర్థికవేత్తగా ఎదిగారని కొనియాడారు.
యూపిఏ ప్రభుత్వ హాయంలో ప్రధానిగా ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ఆయన విస్తృతంగా కృషి చేశారని హరినాధ్‌రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కమ్మరి జనార్దన్‌చారి, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీసెల్ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి నర్సింహ్మ, నవీన్‌చారి, పెంటయ్య యాదవ్, తిమ్మాపూర్ మహేందర్, కాంగ్రెస్ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్, నాయకులు ఆంజనేయులు, నర్సింహ్మ గౌడ్, బాలు, రామకృష్ణ, విక్రమ్, హుసేన్, జెనిగ శివ, అనిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభవిష్యత్‌ను తీర్చిదిద్దిన మన్మోహన్‌సింగ్



మహేశ్వరం మేజర్ న్యూస్ : ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చి దిద్దిన పరిపాలన దక్షుడు భారత మాజీ ప్రదాని మన్మోహన్ సింగ్ (92) మరణం చాలా బాధాకరమని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజు గోల్లూరు అన్నారు. శుక్రవారం మండలంలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని సుదీర్ఘ కాలంపాటు పాలించిన ప్రదానుల్లో మన్మోహన్ సింగ్ ఒక్కరున్నారని ఆర్థికమంత్రిగా, రాజ్యసభసభ్యుడిగా , వాణిజ్యంమంత్రితిత్వశాఖ సలహాదారుగా, ప్రణాళిక సంఘం చైర్మన్, ఆర్‌బిఐ గవర్నర్‌గా,ప్రధాని సలహాదారుణిగా, పలు శాఖలో విశిష్ట సేవలు అంధించారన్నారు. 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానమంత్రిగా సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్, రమేష్, బాలరాజు, అంజయ్య, శ్రీశైలం , మంత్రి విజయ్, రవి, తుల్జా నాయక్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆర్థిక క్రమ శిక్షణ నేర్పిన మహా వ్యక్తి
# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

- బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): భారతదేశానికే ఆర్థిక క్రమశిక్షణ నేర్పిన మహా వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఆయన మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీర్చలేనిదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ మన్మోహన్ పాలనలో జవాబుదారీతనం పార దర్శకత ఉండేదని 2005లో సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన నాయకుడు అని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేశ యాదిలో చెరగని వారి చరిత్ర చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, పన్నాల రాజేందర్ రెడ్డి, మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సువార్త నాయకులు రాళ్ళ గూడెం శ్రీనివాసరెడ్డి, ఎర్ర జైహింద్, మర్రి హనుమంత రెడ్డి, కందాడి శ్రీరామ్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, బాలింగాన్ని జంగయ్య, పెత్తుల ఆనంద్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, గట్టు బాల కృష్ణ, కార్యదర్శి శ్రీధర్, రవికాంత్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సూర్ణగంటి విజయ్, బంగారి అశోక్, నీరుడు శ్రీరాములు, శ్రీధర్ రెడ్డి, తిరుమలేష్, సామ వరుణ్, సుధాకర్, ఉమేష్, భాస్కర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మతపరమైన రాజకీయాలను చేస్తూ
# ప్రజలకు విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు




మహేశ్వరం మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు) సిపిఐఎం మహేశ్వరం మండల 6 వ మహసభ శుక్రవారం మండల కేంద్రంలోని బిసి కమ్యూనిటి హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ . రాజు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఆనుసరిస్తూ దేశంలో మతపరమైన రాజకీయాలను చేస్తూ ప్రజలకు విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆశల పల్లకిలో నడుస్తుందని ఆరు గ్యారెంటీలతో ప్రజల మభ్యపేడుతూ పాలన కోనసాగిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం నూతన మండల కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కవిత, అల్వాల రవికుమార్, శేఖర్, ప్రకాష్, జగన్, జంగయ్య, మల్లేస్, శ్రీశైలం, చంద్రయ్య, లక్ష్మి, శైలజ , బుజాత తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె...

- రెగ్యులర్ చేయాలని డిమాండ్ 22వ రోజుకు చేరిన సమ్మె



నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు.



రోడ్డుపై వంటా వార్పు చేస్తూ నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు.

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) :**
వికారాబాద్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు తమను రెగ్యులర్ చేయాలని చేస్తున్న నిరవధిక సమ్మె 22వ రోజుకు చేరింది. విద్యాశాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది వికారాబాద్ జిల్లాలో దాదాపుగా 747 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేత నాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక చస్తున్నామని ఆవేదన, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుం టున్నారు.

**సమగ్రశిక్ష ఉద్యోగుల వంటావార్పు....**
నిరవధిక సమ్మెలో భాగంగా జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సమ్మె గురువారం 22వ రోజు చేరింది. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉద్యో గులు వంటావార్పుతో నిరసన తెలిపారు.

**సీఎం హామీ నిలుపుకోవాలి : శ్రీశైలం యాదవ్.**
**మెసెంజర్ల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు.**



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 18 ఏండ్ల నుంచి చాలి చాలని జీతాలతో పనిచేస్తున్నారు. పోషించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఎంప్లాయిలు ను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి మోసం చేసిం ది. గతంలో పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి మా ఆందోళనకు మద్దతు. పలికారు. సీఎం రేవంత్ రెడ్డి తన హామీని నిలబెట్టుకోవాలి.

**ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం...**
**: గంగ్యా నాయక్**
**సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం**
**వికారాబాద్ జిల్లా అధ్యక్షులు.**



మా సమస్యల పరిష్కారం కోసం పదేండ్లుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదు.. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఇతర డిమాండ్లను నెరవేర్చాలి. ప్రభుత్వం స్పందిం చకుంటే పోరాటం ఉదృతం చేస్తాం.


# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని శ్రీ స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పరిగి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ గారి మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిం దని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని, భారత మాజీ ప్రధాని, మేధావి,రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతి రూపం కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కుడుముల యాదయ్య, నాయకులు గనేమోని శ్రీనివాస్, అనేం అంజనేయులు, చిన్న నర్సిములు, రామకృష్ణ, మహిపాల్, సత్యనారాయణ, కృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు ఏజాజ్, రామకృష్ణ రెడ్డి, సర్వర్, వెంకట్ రాంరెడ్డి, కుడుముల వెంకటేష్, జగన్, మల్లేశ్,రాజ పుల్లారెడ్డి, రామచంద్రయ్య, వెంకటేష్, నసీర్, శ్రీను, టౌర్యానాయక్, మాదవ్రెడ్డి, పర్వత్రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, యాదయ్య, రవికాంత్రెడ్డి, వేణుగోపాల్రెడ్డి, అనిల్, బాలు, గణేష్, రవి నాయక్, ఖాలిద్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల సస్యరక్షణ చర్యలపై అవగాహన



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి

బొంరాస్‌పేట్, డిసెంబరు 27 (మేజర్‌న్యూస్): పంటల సస్యరక్షణ చర్యలపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలోని ఈర్లపల్లి, దుద్యాల, బొంరాస్‌పేట్ గ్రామాల్లో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలను వ్యవసాయ అధికారులు తులసి, మాణికేశ్వరితో కలిసి పరిశీలించారు. వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ తెగులు నివారణకు 1 మిల్లీ లీటర్ల టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రాముల క్లో రోథాలోనిల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మొవ్వు కుళ్లు వైరస్ వ్యాప్తి చెందకుండా నివారణకు 5 గ్రాముల థయోమిథాక్సిమ్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మొదలు కుళ్లు తెగులు ఆశించకుండా 2 గ్రాముల కార్బండజీమ్, మాంకోజెబ్ మిశ్రమ మందును లీటజు నీటికి కలిపి మొక్కల మొదళ్ల దగ్గర నేల తడిచేలా పిచికారి చేయాలన్నారు. పోగాకు లద్దె పురుగు నివారణకు జిల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలన్నారు. ఎకరానికి 10-15 పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలన్నారు. పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5 శాతం వేప గింజల కాషాయం పిచికారి చేయాలన్నారు. ఎదిగిన లార్వా నివారణకు 1 మిల్లీ నోవాల్యూరాన్ లేదా 2 మిల్లీ ఫ్లూబెండమైడ్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, మల్కప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక వేత, మాజీ ప్రధాని మరణం

# ఈ దేశానికి తీరని లోటు

– మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మలిపెద్ది సుధీర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 27) : దేశ ప్రధానిగా ఎన్నో ఆర్థిక సంస్కరణ తీసువచ్చిన గొప్ప ఆర్థికవేత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం లోని అంబేద్కర్ వగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నత్తి కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రగాడ సంతాపం తెలుపుతూ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ మేరకు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు ప్రధాన మంత్రిగా దేశ అభివృద్ధికి ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకవచ్చారని, ఇలాంటి మహోన్నతున్ని కోల్పోవడం దురదృష్టకర మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ దేరంగుల బాలరాజు, నాయకులు బాషగాళ్ళ సంజయ్ గౌడ్, బాషగాళ్ళ విజయ్, బద్దం కుమార్, అబేద భేగం, చెరుకూరి యాదయ్య, దేరంగుల ముత్తయ్య, జోగు మల్లేష్, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్, చంద్రశేఖర్, చంద్రమౌళి, వెంకటేష్, రాజేష్, ప్రదీప్, జోగు సురేష్, మొర మధు తదితరులు పాల్గొన్నారు.


# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి



తుంకిమెట్లలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 27 (మేజర్ న్యూస్): బారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలామలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ భారత దేశ ఆర్థిక మంత్రిగా పని చేసిన కాలంలో ఓ కీలకమైన మలుపుగా మారిందన్నారు. ఆర్థిక సంస్కరణల విధానాన్ని ప్రారంభించిన ఆయన ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, మల్లేశ్, ధర్మేందర్‌సింగ్, తోలు వెంకటయ్య, సంతోష్‌నాయక్, భీమయ్యగౌడ్, దేశ్యానాయక్, హనీఫ్, మోతిలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27)ః నూతనంగా ఎన్నికైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మాణించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్. అనంత రం సంతోష్ గౌడ్‌ను అభినందించిన రాష్ట్ర అధ్యక్షుడు శివచరన్ రెడ్డి. ఆయనతో పాటు యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్ గౌడ్, లోకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తగడి ఈశ్వర్, వికారాబాద్ నియోజకవర్గ ఉపదక్షుడు అవినాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, వికారాబాద్ మండల అధ్యక్షుడు అమన్ మజీద్, బంట్వారం మండల అధ్యక్షుడు చిర్ర అరుణ్, మోమిన్పేట్ మండల అధ్యక్షుడు శుభాష్, నాయకులు మనిదీప్ రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్

● మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చేసిన గొప్ప మహానీయులు స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు, మండలంలోని నోముల, ఆరుట్ల,



చెన్నారెడ్డి గూడ, బండలేమూర్, జాపాల తదితర గ్రామాల్లో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.. ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్ పేరు ప్రఖ్యాతలు పొందారన్నారు. పీవీ నర్సింహరావు హయంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మన్మోహన్ సింగ్ పూర్తిగా మార్చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా విలక్షణ పార్లమెంటేరియన్‌గా మన్మోహన్ సింగ్ సేవలు అందించారని తెలిపారు.

వారి జీవితంలో ఎన్నో కీలక పదవులు అధిష్టించిన ఆయన సామాన్య జీవితం గడిపారన్నారు. మన్మోహన్ సింగ్ నిరాడంబరమైన కుటుంబం నుండి వచ్చి గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగారన్నారు. వివిధ ప్రభుత్వ పదవుల్లో పనిచేసిన ఆయన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ మరణించడం దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు



బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, పెర్క మూర్తి, సీనియర్ నాయకులు వల్లూరి ముత్యమయ్య, జిలమోని సత్తయ్య, కావలి బుగ్గరాములు, నాయకులు పాతులోత్ శ్రీనివాస్ నాయక్, పాశం వెంకటేష్ గౌడ్, బద్దుల బాలయ్య యాదవ్, పల్లాటి బాల్‌రాజ్, జంగయ్య, రవీందర్, జైపాల్ రెడ్డి, డాక్టర్ ఏర్పుల సంజీవ్ కుమార్, దూసరి శ్రీనివాస్ గౌడ్, బురుగు ఐలేష్ యాదవ్, రామకృష్ణ, ఉపేందర్ రెడ్డి, పల్లాటి రవి, కసరమోని రాజేష్ యాదవ్, ఐతరాజు రాజు, నల్ల భరత్ ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27):భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ మరణంతో దేశంలో ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు. దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు డాక్టర్ మన్మోహన్‌సింగ్ విశేష కృషి చేశారని, దేశప్రజల సుభిక్షానికి దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి అనితవిజయ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, కండె పాండురంగయ్య,



కాంగ్రెస్ నాయకులు వస్పుల మానయ్య, ఖాదర్‌ఖాద్రి, జగన్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నిట్ట నారాయణ, పులికంటి మైసయ్య, ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మా, ఎం.ఎ రహీం, ఫరీద్, బాబా, పురేష్‌నాయక్, గాజుల శ్రీను, రఫి, మహేష్, వాటర్ బాబా, మేడిగడ్డ కృష్ణనాయక్, నాసర్, రామకృష్ణ, శ్రీను, కరీం, రహీం, అబ్దుల్ ఆలీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవ మరువలేనిది





జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవ మరువలేనిదని, ఆయన మరణం దేశ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు తీరని లోటని జల్ పల్లి, శ్రీరామ కాలనీ కాంగ్రెస్ నాయకులు అన్నారు. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని జల్ పల్లి, శ్రీరామ కాలనీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దేశ ప్రజల కోసం మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఎన్నో సేవలు చేశారని పేర్కొన్నారు. ఆయన మరణం దేశ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు తీరని లోటు అని తెలిపారు. దేశ ప్రజల కోసం అనేక అభివృద్ధి, పథకాలను చేపట్టి, తనదైన శైలిలో దేశానికి గుర్తింపు తెచ్చి, దేశ చరిత్రలో నిలిచారన్నారు. మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలి

–సొసైటీ చైర్మెన్ దేవరం వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27) యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని చేవెళ్ల సహకారం సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు.

చేవెళ్ల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని ఫుడ్‌కోర్ట్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృథా చేసుకోవద్దని, స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఇతరులకు ఉపాధి కల్పించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని నిర్వహకుడు బంగరి శివకుమార్‌కు సూచించారు. ఆహార విషయంలో క్వాలిటీ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు పడాల రాములు, బంగరి రవి తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● సీఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 27): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. కార్మికుల రెండు రోజుల సమ్మెలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ పంచాయతీలో 40 సంవత్సరాలు పని చేస్తున్న వారిని సర్పంచ్‌గా కొత్తగా ఎవరు ఎన్నికైతే వారు, పాత సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించుకుంటున్నారని ఆవేదన చెందారు.వారి ఆరోగ్యాలను పనంగా పెట్టి మురికిలో పని చేస్తున్న సిబ్బందిపై ప్రభుత్వాని కనికరం లేదని, వారికి సరియైనా జీతాలు లేవని, వారికి పర్మినెంట్ చేయకపోవడం దురదుష్టరమన్నారు. సిబ్బందికి 18 వేల వేతనం, ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో బాల్‌రాజ్ గౌడ్,యాదయ్య, నర్సింహ, హరికృష్ణ, శ్రీధర్, వాటర్‌మెన్‌లు అనిల్, కామాటిలు అంజయ్య, యాదయ్య, గణేష్, శోభ, జయమ్మ, కళమ్మ, యశోద, పార్వతమ్మ, జంగయ్య, ఇందిర్మ, బావయ్య, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్‌మోహన్ సింగ్ భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్‌బేగ్ అన్నారు. మండలంలోని నేదునూరు గ్రామంలో మన్‌మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్బిఐ గవర్నర్‌గా, ప్రణాళిక సంఘం చైర్మన్, ఆర్థిక మంత్రితో పాటు, 10 ఏళ్లు దేశానికి ప్రధానమంత్రిగా సేవలందిన మన్‌మోన్ సింగ్ సేవలు ఆదర్శప్రాయమన్నారు.కార్యక్రమంలో నాయకులు రూప్ చందర్, సురేష్, బాలయ్య,వరికుప్పల బాబు, మాధవరెడ్డి, సీపీఎం పార్టీ నాయకులు బుడ్డీరపు శ్రీనివాస్,శ్రీరాములు, సంజీవ, జగన్, మహేందర్, పాండు, వెంకటయ్య, మహేందర్, భిక్షపతి, రమేష్, జంగయ్య,గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి

# దేశానికి తీరని లోటు

–చేవెళ్లలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెం బర్ 27): దేశ మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, చేవెళ్ల సహకారం సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపం ప్రకటించి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీగల నాయకుడిని కోల్పోయిందన్నారు. భారత ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్‌సింగ్‌కే దక్కిందన్నారు. 2004 నుంచి 2014 వరకు రెండుసార్లు దేశ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, టీసీసీ సంయుక్త కార్యదర్శి బి. శ్రీనివాస్‌గౌడ్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పాండు, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, నర్సింహులు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు తాజోద్దీన్, క్రిష్ణగౌడ్, యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సేవలు మరువలేనివి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27) : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. దేశాన్ని ఆర్థిక పురోగాభివృద్ధిలో పయనింపజేసేలా మన్మోహన్ సింగ్ చూపిన చొరవ దేశ చరిత్రలో నిలిచిపోతుందని వివరించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఆశయ సాధనలో ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం ఇచ్చి వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని వివరించారు. అలాంటి మహానీయుడు భౌతికంగా దూరం కావడం బాధకరమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, చైర్మెన్‌లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 27): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకవచ్చిన భూ భారతితో అనేక ఏళ్లుగా పేరుక పోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అభిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలుపుతూ... నాడు మాజీ సీఎం కేసీఆర్ తీసువచ్చిన ధరణితో సమస్యలు తీర్చక పోగా, అనేక కొత్త సమస్యలను తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు, దీంతో పది ఏళ్ళుగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేసి, రైతుల సమస్యలు తీర్చేలా భూ భారతిని తీసుకవచ్చారని తెలిపారు. మహేశ్వరం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ అసైన్ట్‌మెంట్ భూములకు ప్రొటెక్షన్ కమిటీ వేసి భూముల పరిరక్షణకు తోడ్పాటు అందించడం ఆనయకు ఎంతో ఋణపడి ఉంటామని శ్రీధర్ అన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు నివాళలర్పించిన కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 27): భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్ మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళలు అర్పించారు. శుక్ర వారం కందుకూరు మండల కేంద్రంలో మన్‌మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, సబావత్ కృష్ణానాయక్,రాణ ప్రతాప్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎండి.అప్జల్‌బేగ్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ పాండు,గుండ్ర సుధాకర్‌రెడ్డి,రామ్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, పెరుమల్ల శేఖర్, మీగడ యాదగిరి, సుదర్శన్,వెంకటేష్, టి.నర్సింహ, గాదె కుమార్‌లు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

- మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ తెలిపారు. మూడు చింతలపల్లి మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్బిఐ గవర్నర్, ఆర్థిక మంత్రి, ప్రధానమంత్రి హోదాల్లో మన్మోహన్ సింగ్ దేశ అభివృద్ధికి చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన మరణం భారతదేశానికి అపూర్వ నష్టం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉద్దె మర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మాజీ ఉపస ర్పంచులు వంగా వెంకటరమణారెడ్డి, కటికల వైద్యనాథ్, కిసరి నర్సింహులు,



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న ఏఎంసి ఛైర్మన్ బొమ్మల పల్లి నర్సిములు యాదవ్

మర్యాల వీరేష్ సెట్, తూము వెణుగోపాల్ రావ్, గుర్రం బస్వ రెడ్డి, జెర్రిపోతుల నర్సింహులు, లక్ష్మయ్య, వంగ భూపాల్ రెడ్డి, తుంకి వెంకటేష్, సింగం కృష్ణ, కటికెల గోపి, కోమ్ము లక్ష్మణ్, మాడమైన సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, బాబు రావు, కిసరి బానుచందర్, నర్సింహులు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

– పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 27) : భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరతరం కృషి చేసిన ఆర్థిక వేత, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్‌టీపీసీ కూడలిలో శుక్రవారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణ పట్ల ప్రగాడ సంతాపం తెలుపుతూ ఆయన చిత్ర పట్టానికి పూలమాలలు వేసి నివాళు లు ఆర్పించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరాడంబ ర జీవితం, దేశం పట్ల వారి అంకిత భావం, భావితరాలకు స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికాల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు సగ్గ




మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పిస్తున్న సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు.

శ్రీనివాస్, నాయకులు రూప్ సింగ్ నాయక్, కొంతం శంకర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, వినయ్, సుధాకర్ రెడ్డి, నరేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, మీసాల శ్రీరాములు, పత్తేపు పోశెట్టి, బొట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా అయ్యప్ప మహా పడిపూజ

- అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు
- హాజరైన ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):
హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ పీర్జాదిగూడ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణా గౌడ్ ఆద్వర్యంలో అమ్మ శభరీ గార్డెన్లో శుక్రవారం అయ్యప్ప నామస్మరనలతో మహా పడి పూజ నేత్రపర్వంగా సాగింది. ఈ పూజాకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేయర్ అమర్ సింగ్. డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్లు హాజరై అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం మేయర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి కరుణాకాటాక్షాలు నగర ప్రజకు ఎల్లవేళలా ఉండాలని దేవదేవున్నీ కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శారదా ఈశ్వర్ రెడ్డి. ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆకలమరణం పట్ల తాండూరులో శుక్రవారం నాడు పలువురు నివాళులర్పించారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో గలా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశ మాజీ ప్రధాని రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు నివాళులు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధానిగా,ఆర్థికవేత్తగా, గొప్ప రాజకీయ, సామాజిక నేతగా దేశానికి ఎన్నో సేవలు అందించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు :ప్రభాకర్ గౌడ్, వెంకన్న గౌడ్, రాము, భీమ్ సింగ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు: గాజుల మాధవి, నేతలు: సర్దార్ ఖాన్,ఉ త్తమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులను

# డి అడిక్షన్‌లో చేర్పించాలి

- ఎస్ఎల్‌సిఎ కోఆర్డినేటర్ శ్రీపాద సుధాకర్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): మాదకదవ్యాల, మద్యపాన నివారణపై రాష్ట్రస్థాయి కోఆర్డినేటింగ్ ఏజెన్సీ న్యూ హోప్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శిక్షణ అంగన్వాడి టీచర్లకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌సిఎ కోఆర్డినేటర్ శ్రీపాద సుధాకర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం యువతలో ఎక్కువైందని ఈ మహమ్మారిని తగ్గించడానికి మాస్టర్ వాలంటరీలు( నశాముక్త భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా) స్వచ్ఛందంగా పనిచేయాలని, మత్తు బానిసలుగా మారిన వ్యక్తులను డి అడిక్షన్ లలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కొడంగల్ సిడిపిఓ రజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, దశమ్మ వికారాబాద్ సూపర్వైజర్ శాంత జిల్లా సంక్షేమ అధికారిని ఆఫీస్ నుండి ఎం వెంకటేష్ ఎఫ్ ఆర్ వో నశాముక్త భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ పులిందర్, మధు అలాగే వికారాబాద్ జిల్లాలోని ప్రతి మండలం నుంచి ముగ్గురు అంగన్వాడీ టీచర్స్ పాలొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

: రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్

శామీర్ పేట,మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపించిన నేతగా దేశానికి ఎంతో సేవచేసారని కొనియాడారు. ఆయన నిష్కళంక రాజకీయ జీవితాన్ని, ప్రజాస్వామ్యానికి చేసిన కృషిని ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, స్వామి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): ఆదర్శంగా నిలుస్తున్న బొంపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు బొంపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త ఎంకేపల్లి హనుమంతు యాదవ్ నాన్న చిన్నయ్య అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బొంపల్లి బిజెపి కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం సహాయం రూ. 10.000 అందించారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీపీ సార్ మీకు హ్యాట్సాఫ్

● ఏసీపీ శ్రీనివాస్ రెడ్డికి అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం

● ఏసీపీ శ్రీనివాస్ రెడ్డికి ఉన్న మర్యాద ఎస్ఐ అశోక్‌కి లేదా...?



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) :ప్రతి సంవత్సరం నిష్టగా 41 రోజుల దీక్ష విషయంలో మాల ధరించిన ప్రతి ఒక్క అయ్యప్ప స్వామి తన కుటుంబ సభ్యుల సమక్షంలో స్వామివారి పూజ నిర్వహిస్తారు. ఈ క్రమంలో మేడ్చల్ మండలంలోని కండ్లకోయ గ్రామంలో బుధవారం నిర్వహించిన పూజ కార్యక్రమంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఈరోజు అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించవద్దని మేడ్చల్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ ప్రవర్తించిన తీరుపై అయ్యప్ప స్వాములు గురువారం మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప స్వాముల ముందు చేతులు కట్టుకుని తను వేసుకున్న షూస్ విప్పి మర్యాదపూర్వకంగా నిలబడడం పట్ల అయ్యప్ప మాల దీక్ష ధరించిన మాలదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఏసీపీకి సార్ కి ఉన్న మర్యాద కింది స్థాయికి సిబ్బంది అశోక్‌కి లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



కొడంగల్, డిసెంబరు 27 (మేజర్ న్యూస్): కొడంగల్ పోలీస్‌స్టేషన్‌ను వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం సందర్శించారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రైమ్‌కు సంబంధించిన రికార్డులు పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసులు నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. వాహనాల తనిఖీలతో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. పోలీసు సిబ్బంది పనితీరు పట్ల ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవీ.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కలప లారీ పట్టివేత



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః ఉమ్మడి కుల్కచర్ల మండల పరిధిలోని అడవి వెంకటాపూర్ గ్రామపంచాయతీ శివారులో శుక్రవారం ఆక్రమంగా కలప తరలిస్తున్నారనే సమాచారంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహినుద్దీన్ అట్టి కలప లారీని పట్టుకొని డ్రైవర్ హైమద్ పై కేసు నమోదు చేసి లారీని అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కలప తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సీపీఎం జిల్లా మహాసభలకు 'పట్నం' ముస్తాబు

● నేడు భారీ బహిరంగ సభ ● హాజరుకానున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ● రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, డీజీ నర్సింహ రావు




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) :
సీపీఎం రంగారెడ్డి జిల్లా 10వ మహాసభలకు ఇబ్రహీంపట్నం ముస్తాబైంది. మహాసభల కోసం ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సాగర్ రోడ్డు వెంబడి ఎర్ర జెండాలు, తోరణాలతో అలంకరించారు. పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి, కృష్ణమూర్తి, పాష, నరహరి, పోచమోని జంగయ్య, కర్రె కోటప్ప, జంగారెడ్డి, తోడె అడివయ్య, మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మహాసభలను జయప్రదం చేయాలంటూ వాల్ రైటింగ్ వేశారు. ఏ వీధికి వెళ్లినా ఎర్ర జెండాలే కనిపిస్తున్నాయి.



**అంబేద్కర్ చౌరస్తాలో నేడు బహిరంగ సభ** :సీపీఎం జిల్లా మహాసభలు నేడు, రేపు భారత్ గార్డెన్‌లో జరగనున్నాయి. నేడు మధ్యాహ్నం 12 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, డీజీ నర్సింహ రావు, జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, మధుసూదన్ రెడ్డి, సామేల్, జగదీష్ హాజరుకానున్నారు. సభకు సీపీఎం శ్రేణులు భారీగా తరలిరానున్నారు.

# అంగన్వాడీ సరుకులు పక్కదారి

దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27)ః గుండాల గ్రామంలో ఘటన 8 అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతఘలు, గర్భిణిలు, చిన్నారులకు అందించే సరుకులు పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అంగన్వాడీ సెంటర్ నుంచి వివిధ రకాల సరులను బాలింతలు, గర్భిణిలు, చిన్నారులకు అందించాలని ఆదేశిలిస్తే కొందరు అంగన్వాడీ టీచర్లు, ఆయలతో కుమ్మక్కై సరుకులను సెంటర్ నుంచి పక్కదారి మళ్లిస్తున్నారు. ఈ ఘటన శుక్రవారం దోమ మండల పరిధిలోని గుండాల అంగన్వాడీ సెంటర్లో వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఓ చిన్నారుడితో అంగన్వాడీ సెంటర్ నుంచి బాలింతలకు 'అందించాల్సిన పాల ప్యాకెట్లను అక్రమంగా తన నివాసానికి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేసింది. అట్టి చిన్నారుడిని గ్రామస్తులు నిలదీయగా సరుకులను ఆయ తీసుకురమ్మందని సమాధానం చెప్పుకొచ్చాడు. గతంలో కూడా అంగన్వాడీ సరుకులను ఆయతో కలసి టీచర్ మాయం చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో పక్క అంగన్వాడీ సెంటర్లో దించుకోవాల్సిన సరుకులను టీచర్ తన ఇంట్లో దించుకుంటుందని ఎ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి టీచర్ చేస్తున్న నిర్వహాకంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అంగన్‌వాడీ సరుకులను తీసుకెళ్తున్న బాలుడు

# ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక గ్రామాల్లో మురుగు నీరు విజృంభణ

● పరిశుభ్రత గురించి అడిగిన వ్యక్తులపై వ్యతిరేకత చూపుతున్న గ్రామ కార్యదర్శి



చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచండని గ్రామస్తులు, జిల్లా పరిషత్ హై స్కూల్ వెంబడి ఉన్న మురుగనీరును స్థానిక ఎంఈఓ రామచందర్ పదే పదే చెబుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామంలో ఎస్సి కాలనిలో,జిల్లా పరిషత్ పాఠశాల దగ్గర పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఎక్కడ చూసినా చెత్త చెదారం దర్శనమిస్తున్నాయి. కొన్నిరోజులు గడిస్తే రోడ్డు పై వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కలువ,మొరిలలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడ ఆగిపోయి నీరు కదలని పరిస్థితి ఏర్పడింది. రోజుల తరబడి నీరు నిలవడంతో దుర్వాసన వస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించాలని గ్రామ ప్రజలు పై అధికారులను కోరుతున్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయం

కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 27) : మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరనీయం అని పలువురు గుర్తుచేశారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, యువకులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... భారతదేశ మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి దేశ, రాష్ట్ర ప్రజలకు తీరని లోటు అని గుర్తుచేశారు. 1987సంవత్సరంలో పద్మవిభుషణ్ పొందిన బారత ముద్దు బిడ్డ అని స్మరించుకున్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మోడల్ స్కూళ్ళ ఏర్పాటు కోసంఎంతో కృషి మహనీయుడు మన్మోహన్‌సింగ్ లాంటి గొప్పవ్యక్తి మన మద్య లేకపోవడం బాదకరం అని అన్నారు. నివాళులు అర్పించిన వారు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



సూర్య
www.suryaa.com



# హోటల్ మేనేజ్మెంట్ రంగంలో మెరుగైన భవిష్యత్తు

● తెలుగు అరోమా డైరెక్టర్, చెఫ్ శ్రీకాంత్



మొదటి బహుమతి సాధించిన విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



విద్యార్థులు తయారుచేసిన వంటకాలను పరిశీలిస్తున్న చెఫ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః హోటల్ మేనేజ్మెంట్ రంగంలో విశాలమైన అవకాశాలను వినియోగించుకోవాలని తెలుగు అరోమా డైరెక్టర్ మరియు చెఫ్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని లియో అకాడమీ హస్పిటల్ అండ్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ ఫెస్టివల్‌లో తెలంగాణలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొని అనేక రకాల సృజనాత్మక వంటకాలను తయారు చేశారు. ప్రముఖ చెఫ్‌లు ఈ వంటకాలను పరిశీలించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు జ్ఞాపికలను అందజేశారు. చెఫ్ శ్రీకాంత్ మాట్లాడుతూ, హోటల్ మేనేజ్మెంట్ కోర్సు ద్వారా స్టార్ హోటల్స్, క్రూయిస్ లైనర్స్, ఎయిర్ లైన్స్ వంటి అనేక రంగాల్లో విశేషమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఇప్పుడు నుంచే సరైన నిర్ణయాలు తీసుకోవాలి, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లియోనియా చెఫ్ రాజ్, కోస్తా క్రూయిస్ లైన్స్ నుండి యోగేష్, అకాడమీ ప్రిన్సిపాల్ సయంతిని, సిబ్బంది, పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫుడ్ ఫెస్టివల్ విశేషంగా ఆకట్టుకోగా, విద్యార్థుల ప్రతిభ స్థానికంగా ప్రశంసలు పొందింది.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, డిసెంబరు 27 (మేజర్ న్యూస్) :
మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో సంస్కరణలకు దిశ నిర్ధేశం చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, భాస్కర్, వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, అశ్వాఖ్, పరమేశ్, సాయిలు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలి

ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్

కొడంగల్, డిసెంబరు 27 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ. గుల్షన్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్నా.. కొడంగల్‌లో అభివృద్ధి పనులను ఎందుకు చేపట్టడం లేదని ఆరోపించారు. అంబేడ్కర్ చౌరస్తా ఇరుకుగా ఉండటంతో ప్రతీ నిత్యం వాహనదారులు నరకయాతన పడుతున్నారన్నారు. చౌరస్తా విస్తరణ కోసం అధికారులు పరిశీలన చేపట్టి నెలలు గడుస్తున్నా నేటి వరకు పనులు చేపట్టలేదన్నారు. అదే విధంగా వినాయక చౌరస్తా కూడా ఇరుకుగా ఉండటంతో ఆ మార్గంలో ఓ వాహనం వస్తుందంటే మరో వాహనం ఆగాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ముందు కాంప్లెక్స్ నిర్మాణం చేపడతామని అధికారులు చెప్పినా నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో శిథిలావస్థకు చేరిన షాదీఖానా (ఉర్దూ ఘర్) దుస్థితి గురించి అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందించడం లేదన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. భగీరథ తాగునీరు సక్రమంగా రాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. గతంలో ఉన్న తాగునీటి పైపులైన్‌లను తొలగించి గత ప్రభుత్వ హాయంలో మిషన్ భగీరథ పైపులైన్‌లు వేసి ప్రెషర్‌ను తగ్గించడంతో కుళాయిల ద్వారా సన్నని ధారాల నీరు రావడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కొడంగల్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్‌హుసేన్, సయ్యద్ ముస్తఫా, షేక్ ఆబీద్, షేక్ రుమాన్, ఎండీ.అజహర్, ఎండీ.ముర్తజా, ఎండీ.ఆమేర్‌హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, దేశానికి ఎనలేని నష్టం

రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి



అలియాబాద్ గ్రామంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంఠం కృష్ణారెడ్డి

శామీర్ పేట,మేజర్ న్యూస్, (డిసెంబర్ 27)ః మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని షామీర్ పేట మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక సంస్కరణలకు నాంది పలికి, దేశ అభివృద్ధికి ఆర్థికంగా దిశానిర్దేశం చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, దేశానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె వెంకటేష్, శ్రీకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంసిపల్లి మండల సోషల్ మీడియా కో– ఆర్డినేటర్ నల్ల గణేష్ మృతి

● నివాళులు అర్పించిన వజ్రేష్ యాదవ్



షామిర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ నల్ల గణేష్ గురువారం రాత్రి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ దుర్ఘటన స్థానిక కాంగ్రెస్ పార్టీ వర్గాలను విషాదంలో ముంచెత్తింది.వారి పార్థివ దేహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్ల గణేష్ పార్టీ కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ– బ్లాక్ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నల్ల గణేష్ మృతి పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. గణేష్ కుటుంబానికి నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

● గ్రామాలలో దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ● టౌన్ సిఐ సంతోష్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సంతోష్ కుమార్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః
సైబర్ నేరగాలి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని తిప్పికొట్టేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ కళా బృందాలచే అనేక కార్యక్రమాలు కొనసాగిస్తుందని వాటిని ప్రజలు గ్రహించి వారి ఉచ్చులో పడకుండా ఉండాలని టౌన్ సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

గ్రామంలో గ్రామ దేవతలకు ఎన్ని సంవత్సరాలకు ఒకసారి జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ఏ ఏ కమిటీ వాళ్ళు ఎంతమంది ఉన్నారు గతంలో సర్పంచుగా ఎవరు విధులు నిర్వహించారు అదే విషయాలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. గ్రామంలో అత్తరు కుల పతాలకు అతిథంగా కలిసి మెరిసిఉండాలని పేర్కొన్నారు. మీ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తే పోలీసు వారికి తెలియపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయప్ప గ్రామాల పెద్దలు యువకులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఛలో ఇందిరా పార్కు నిరహారదీక్షకు

# యాదవులు పెద్దెత్తున తరలిరావాలి

● యాదవ హక్కుల పోరాట సమతి జిల్లా అధ్యక్షుడు మెట్టు గణేష్ యాదవ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 27) : యాదవులకు రావాల్సిన వాటకోసం చేపట్టిన ఛలో ఇందిరా పార్కు నిరహార దీక్షకు యాదవులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెట్టు గణేష్ యాదవ్ కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 15 శాతం ఉన్న యాదవులకు ఒక మంత్రి పదవి, 3 ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ ఛైర్మన్ పదువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చేపడుతున్న ఛలో ఇందిరా పార్క్ నిరహార దీక్షకు జిల్లా నుండి యాదవులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. మన హక్కులు మనం సాధించుకునే విధంగా యాదవుల గళం ప్రభుత్వానికి వినిపించే విధంగా యాదవులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# హిందూ దేవుళ్లు, హిందూ.. పండగలంటే అంత ఇబ్బందా : ఈటల రాజేందర్

– ఎస్ఐ అశోక్ ప్రవర్తించిన తీరును ఖండించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్





మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27) :రాష్ట్రంలో ఉన్న హిందూ దేవుళ్లు, హిందూ పండగలపైనే ఆంక్షలు విధిస్తూ హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని కండ్లకోయలో అయ్యప్ప స్వాముల పడిపూజ విషయంలో ఎస్సై అశోక్ ప్రవర్తించిన తీరుపై, పోలీసుల అధికార బలంతో తిరిగి అయ్యప్ప స్వాములపై కేసులు నమోదు చేసిన ఘటనపై ఎంపీ ఈటెల రాజేందర్ శుక్రవారం కండ్లకోయ గ్రామంలోని అయ్యప్ప స్వాములను పరామర్శించారు. తాను అన్ని విధాల అండగా ఉంటానని అయ్యప్ప స్వాములకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కండ్లకోయ కౌన్సిలర్ హంసకృష్ణ గౌడ్ దంపతులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు జగన్ గౌడ్, సముద్రాల రవీందర్ గౌడ్, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయం

- ★దేశంలో ఉపాధిహామి, సమాచారహక్కు చట్టం అమలువంటి అనేక భృహత్తర పథకాలతో కీర్తిగడించిన గొప్ప నేత
- ★విభిన్నపదవులు అధిరోహించిన నిగర్వి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు
- ★మన్మోహన్‌సింగ్ మృతిపట్ల సంతాపం తెలిపిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): అధ్యాపకుడిగా, రిజర్వ్‌బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యులుగా, ఆర్థికశాఖమంత్రిగానే కాకుండ యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. 2005లో జాతీయ ఉపాధిహామి పథకాన్ని, సమాచారహక్కు చట్టాన్ని అమలులోకి తెచ్చి ప్రజలకు జవాబుదారితనంతో కూడిన పాలన అందించిన మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం మాడ్గుల తాజామాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ కో–ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డిలతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థికవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా కీర్తిపడించిన మన్మోహన్‌సింగ్ తన సుదీర్ఘ రాజకీయజీవితంలో మచ్చలేని నేతగా వెలుగొందారని కొనియాడారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి పూడ్చలేనిదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## రామన్నగూడ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయోద్దు

–మాజీ మంత్రికి వినతి పత్రం అందించిన రామన్నగూడ గ్రామస్తులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 27) ః రామన్నగూడ గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో విలీనం చేయోద్దని శుక్రవారం రామన్నగూడ గ్రామస్తులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, యువ నాయకులు పెద్దోళ్ల దయకర్ మాట్లాడుతూ..చేవెళ్ల మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని విలీనం చేస్తే తీవ్రంగా నష్టపోతామని, చేవెళ్లకు దూరంగా ఉన్న గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపితే అభివృద్ధి అమాడ దూరంలో ఉంటుందన్నారు. రామన్నగూడ గ్రామాన్ని గ్రామపంచాయతీగానే ఉంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సబితాఇంద్రారెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

## డాక్టర్ మందా జగన్నాధంకు ఎమ్మెల్యే కసిరెడ్డి పరామర్శ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27): నాగర్‌కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మందా జగన్నాధం తీవ్ర అస్వస్థతకు గురై హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం నిమ్స్ ఆసుపత్రికి చేరుకొని మందా జగన్నాధంను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్యస్థితి గురించి కుటుంబీకులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించి డాక్టర్ మందా జగన్నాధం త్వరగా కోలుకునేలా చూగడాలని ఆసునత్రి వైద్యులను కోరారు. మాజీ ఎంపిని పరామర్శించిన సమయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి వెంట నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. వాది ఉదా సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా 10 గంటల నుండి 1: గంటల వరకు క్యూబా కాలనీ, క్యూబా మసీద్, క్యూబా కాలనీ నాలా జైన్ హోటల్. వాదియే ముస్తఫా లో వాది హదీస్, ముస్తఫా హిల్స్, అహ్మద్ అష్రఫ్ కాలనీ వరకు. మదర్స ఫీడర్లో జంజం హోటల్, గవర్నమెంట్ స్కూల్, బిఆర్ఎస్ ఆఫీస్. హుదా స్కూల్ ఫీడర్లో బడి మసీద్, బాది సాలెం, షాహినగర్. ఇస్మాయిల్ నగర్ ఫీడర్ లో ఏం కాలనీ, మహమ్మద్ నగర్, కుబ కాలనీ, ముస్తఫా స్కూల్ మదీనా కాలనీ, మునీర్ మజీద్. అలీ నగర్ ఫీడర్లో జమిల్ కాలనీ, మినార్ కాలనీ, చోటా మర్కస్, బడి మర్కస్, న్యూ మొహమ్మద్ నగర్ వరకు. అలాగే ఎర్రకుంట ఫీడర్లో జంజం కాలనీ, సదత్ నగర్, తూర్ కాలనీ, లిమ్రా హోటల్, ఎర్రగుంట చౌరస్తా, ఓవైసీ కాలనీ, టోటల్ గ్యాస్ పంప్ వరకు. బాబా నగర్ ఫీడర్లో గ్రీన్ సిటీ, రెహమాన్ మజీద్, షఫీ బాయ్ మై సన్ కాలనీ, వాది సాలెం వరకు. పారడైస్ ఫంక్షన్ హాల్ ఫీడర్లో ఆల్ జాబ్రి కాలనీ, జీరో నెంబర్ గల్లి, ఏక్ నెంబర్ గల్లి, జంజం బేకరీ, వాది సాలెం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి

●ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు కిన్నెర రవీందర్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 27) : అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యాలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు కిన్నెర రవీందర్ డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కాచవాని సింగారంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని మండిపడ్డారు. వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేసి, అంబేద్కర్ వాదులకు బహిరంగ క్షమాపణలు చేప్పాలని, లేదంటే అంబేద్కర్ వాదులు ఎకమై అమిత్ షాకు, తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



నల్ల గణేష్ (ఫైల్ ఫోటో)

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27)ః ద్విచక్ర వాహనాన్ని ప్రైవేటు కంపెనీ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన గురువారం రాత్రి శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన నల్ల గణేష్ (21) కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మరియు ఆల్ఫామెడ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గురువా రం సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా కేశవరం గ్రామ శివారు ప్రాంతంలో బైక్‌పై వెళ్తున్న సమయంలో టీఎస్ 07 యుఈ 8562 నంబర్ ఉన్న ప్రైవేట్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన గణేష్‌ను సమీపంలోని ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై దర్యాప్తు చేపట్టారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బొంరాస్‌పేట్, డిసెంబరు 27 (మేజర్ న్యూస్): బురాన్‌పూర్ సబ్‌స్టేషన్ పరిళలోని సూర్యనాయక్ తండా, చెరువు ముందల తండా, బుగ్యానాయక్ తండా, మాలేవోని కుంట తండా, మదన్‌పల్లి, మదన్‌పల్లి తండా, సాలిండాపూర్ పరిసర తండాల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ అర్జున్‌కుమార్, ఏఈ నాగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బురాన్‌పూర్ సబ్‌స్టేషన్‌లో నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనుల నిమిత్తం శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను తెలంగాణ ప్రజలు ఎన్నడూ మరవబోరు

● నవాబు రాచిరెడ్డి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27)ః మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సాకారమయినందు ఆయనను రాష్ట్ర ప్రజలు ఎన్నడూ మరవబోరని తెలంగాణ ఉద్యమ కారుడు, బి.ఆర్.ఎస్ నాయకుడు నవాబు రాచిరెడ్డి అన్నారు. మన్మోహన్ సింగ్ మరణంతో దేశం గొప్ప ఆర్థికవేత్తని కోల్పోయిందని తమ సంతా పాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాచిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు, రాజకీయ నిర్ణయాలు జరిగినప్పటికీ మన్మోహన్ ప్రధానిగా ఉన్న హయాంలోనే ఉభయ సభల్లో రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందిందని రాచిరెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను డాక్టర్ సాబ్ అర్థం చేసుకుని స్వేచ్ఛా స్వాతంత్ర్యములను ఆపాదించి పెట్టి తెలంగాణ చరిత్ర పుటల్లో మకుటాయమానంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.